# టెన్నిస్ టూర్నమెంటు



సి. రామచంద్రరావు

టెన్నిస్ ఆటలకని నాలుగు మూలలా తిరిగి అలిసిపోయి, మిగిలిన సెలవు వారం రోజులూ ఇంటిపట్టున విశ్రాంతిగా గడుపుదామనుకుంటున్న సమయానికి గిరి ఉత్తరం వచ్చిపడింది. కరూరులో తన ఆధ్వర్యాన కాస్మాపాలిటన్ క్లబ్బు టెన్నిస్ టూర్నమెంటు నడుపుతున్నదనీ, నేను తప్పకుండా పాల్గొనాలనీ రాశాడు. రాకపోకల ఖర్చులూ, దిన వెచ్చాలూ మొదలైన టూర్నమెంటు ఆటగాళ్ళ మామూళ్ళు బాగానే ముట్టతాయని కూడా ఒక ముక్క ఇరికించాడు. ఇండియన్ రేంకింగ్ కి లెక్కకిరాని కరూరు టూర్నమెంటువంటి ఆటలో పాల్గొనేటప్పుడు మేం ముఖ్యంగా గమనించేది ఖర్చులూ ఇత్యాదికని రాబట్టుకునే సొమ్మే అయినా, ఈసారి నన్నాకర్షించింది అదికాదు. ఈ టూర్నమెంటు గెలవడంవల్ల రేంకింగ్ కి పాయింట్లురావు. పోనీ గత మాసాలో నన్ను జయించిన ముగురిలో ఎవరితోనైనా తిరిగి ఆడి గెలవడానికి ప్రయత్నించే అవకాశముందనుకున్నా. ముగురూ కూడా వింబిల్డన్ లో ఆడడానికి ఇంగ్లండు వెళిపోయారు. ఇంక కరూరులో ఆడేవారు, ఇంతకుముందు నేను జయించిన వారైనా ఉండాలి, లేదా నన్ను గెలవగలిగిన శ్రేణికి చెందినవారు కాకనైనా పోవాలి. అంటే ఈ టూర్నమెంటు గెలవడంవల్ల నాకు ఒరిగేది ఏమీ లేకపోగా, ఏ కారణం చేతనైనా ఓడిపోతే టెన్నిస్ లోకంలో చెప్పలేని నామర్దా కలుగుతుంది. కాని ఈ విషయాలన్నీ నన్నంతగా బాధించలేదు. ఇన్నేళ్ళ తరవాత గిరినీ కమలనీ చూసే అవకాశం నేను ససేమిరా వదలదలుచుకోలేదు. అసలు ఉత్తరం వచ్చింది మొదలు ఎప్పుడువెళ్ళి వాళ్ళింట్లో వాలదామా అని మనసు ఒకటే ఆరాటపడడం మొదలు పెట్టింది. ఆనాడే బయలుదేరుతున్నట్టు గిరికి తంతి ఇచ్చాను. కరూరు వెళ్ళడానికి ఒక పగలు మద్రాసులో ఎలాగూ ఆగవలసి ఉంటుంది. కనుక, వీలుంటే మర్నాడు సాయంత్రం ఎగ్జిబిషన్ టెన్నిస్ ఏర్పాటు చేయవలసిందని నా మిత్రుడు రామకృష్ణకి కూడా ఒక తంతి పంపించాను.

మద్రాసులో అనుకోని సంఘటన జరిగింది. ఎగ్జిబిషన్ ఆట ముగించి, స్నానం చేసి బటలు మార్చుకోడానికని క్లోక్ రూమ్ కి వెళుతున్న సమయంలో రావుగారు వచ్చి పలకరించారు. రావుగారు,—కమల తండ్రి—అక్కడ ఉండడం నన్నాశ్చర్య పరిచింది. తమంతతాముగా వచ్చి పలకరించడం మరీ ఆశ్చర్య పరిచింది. నా ఆశ్చర్యాన్ని వెలిబుచ్చడానికిముందే ఆయన తొందరగా మాట్లాడడం ప్రారంభించారు. క్లబ్బులో నేను ఎగ్జిబిషన్ ఆడుతున్నట్టూ, తరువాత కరూరు వెళుతున్నట్లూ పొద్దుటి పేపర్లో చదివి నా సహాయం అర్థించడానికివచ్చారట. "కాదనడానికి వీల్లేదు," అన్నారు. ఇంకా ఏదో అదేధోరణిలో చెప్పుకుపోతున్నారు. నేను ఆయన మాటలు వినడం లేదు. ఆయన రీతిలోని మార్పు, ఆయన మాటలోని వలత నన్ను కలవరపెట్టాయి. రావుగారిని చూసి సుమారు ఆరేళ్ళయింది. అప్పటికీ ఇప్పటికీ ఆయన ముదురురంగు కోంజీ సూటులోనూ, స్టార్చ్ పెట్టిన షర్టు కాలరులోనూ, స్వహస్తాలతో ముడివేసిన "బౌ" టైలోనూ, లక్షణంగా మెరుగుపెట్టిన "క్రా" షూస్ లోనూ ఏమీ తేడాలేదు. కాని ఆ గంభీరమైన ఆకారం, కించిత్తయినా తొణకని ఆత్మవిశ్వాసం ఏమైపోయాయి? ఆయనలో నిలువెల్లా విషాదచ్ఛాయలు కనిపించాయి నాకు. బట్టలు మార్చుకొని వచ్చి మాట్లాడదామని చెప్పి, ఆయన్ని క్లబ్ లాన్ మీద కూర్చోపెట్టి నేను క్లోక్ రూమ్ కి వెళ్ళిపోయాను.

స్నానాలగదిలో షవర్ కింద నుంచున్నా నన్నమాటే కాని నా మనస్సు అక్కడ లేదు. రావుగారికి నేను చెయ్యగలిగిన సహాయం ఏముంది? కమల కేదైనా కబురు చెప్పడమో, కాకపోతే ఆమెకేదో తీసుకు వెళ్ళడమో అయి ఉంటుంది. అయితే, తండ్రీ కూతురూ మనస్పర్థలు మర్చిపోయి తిరిగి కలుసుకున్నారన్నమాట. కమలా గిరి ప్రణయం, పెళ్ళి—ఆ రోజులన్నీ జ్ఞాపకం వచ్చాయి.

ఆరేళ్ళ క్రితం కమలా గిరీ మొదటిసారి కలుసుకున్నారు. ఆ యేడాది గిరి నేనూ యూనివర్సిటీ టెన్నిస్ పోటీలలో నెగ్గి కొంత పేరు సంపాదించుకోడంవల్ల చాలా టూర్నమెంట్లకి మాకు ఆహ్వానాలువచ్చాయి. పరీక్షలు అయిపోయిన తర్వాత మైసూరు, బెంగుళూరు, కొలీగావ్, మదనపలి మొదలైన చోట్లంతా ఆడి చివరకి లాలీ ఇన్స్టిట్యూట్ టూర్నమెంటులో ఆడడానికి ఊటీ చేరుకున్నాం. ఎండాకాలం కొండల్లో గడపడానికి వచ్చిన రావుగారూ, కూతురు కమలా లాలీ ఇన్స్టిట్యూట్ లోనే ఉండడంవల్ల మాకు వారిపరిచయం కలిగింది. నా పరిచయం పరిచయంగానే ఉండిపోగా కమలా గిరి స్నేహం ప్రణయ కలాపంగా మారి కూర్చుంది. నిజానికి అందులో ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. గిరి అప్పట్లో బాగానే ఆడేవాడు. మంచి భవిష్యత్తు ఉందని పేపరు రాసేవి. పైగా అందగాడని చెప్పుకోవాలి. కాలేజీలో అత

పిల్లలు అతని స్నేహానికి ఎంతగానో ప్రాకులాడేవారు. అసలు ఆడవాళ్ళని ఆకర్షించేశక్తి ఏదో అతనిలో ఉందని నా ఊహ. అయితే కమల గిరిని పెళ్ళాడడం రావుగారికి సుతరామూ ఇష్టంలేదు.

రావుగారు శ్రీమంతుల కుటుంబంలో పుట్టారు. కుటుంబ సాంప్రదాయం, ఆర్థిక స్తోమతు మొదలైనవాటి ఆవశ్యకత ఆయనలో కరడు గట్టుకుపోయింది. గిరికి చెప్పుకోదగ్గ ఐశ్వర్యంలేదు. అతని తల్లిదండ్రులు సమాజంలో అనామకులు; అంటే రావుగారి తరగతికి చెందిన సమాజానికి వాళ్ళు చెందరు. పోనీ, గిరికి ఉద్యోగమైనా లేదు. రెండు మాసాల్క్రితం యమ్. ఏ. పరీక్ష రాసి వచ్చాడు. అతి గారాబంగా, సమస్త ఐశ్వర్యాలలో పెరిగిన తమ ఏకైకపుత్రిక ఇటువంటివాడిని పెళ్ళాడడానికి రావుగారు అంగీకరించలేక పోయారు. కమలా, గిరీ–వాళ్ళతో పాటు నేనూ ఆయన్ని ఒప్పించడానికి సకల ప్రయత్నాలు చేశాం. కాని లాభం లేకపోయింది. చివరకి ఆయన యిష్టం లేకుండానే పెళ్ళి జరిగిపోయింది. రావుగారు పెళ్ళికి రాలేదు. కూతురు తనకి ఇంకేం సంబంధం లేదనీ, తన డబ్బులో చిల్లి గవ్వకూడ ఆమెకి రాదనీ మధ్యవర్తులద్వారా కబురు చేశారు. కమల తొణకలేదు.

కమల కొంచెం తెలివిగా ప్రవర్తించినట్లయితే ఇంత రాద్ధాంతం జరిగి వుండకపోనేమో అనిపిస్తుంది నాకు అప్పుడప్పుడు. "నేను గిరిని ప్రేమిస్తున్నాను, పెళ్ళి చేసుకోమంటావా నాన్నా?" అని ఆమె రావుగారిని ఎప్పుడూ అడగలేదు. పెళ్ళి చేసుకోడానికి నిశ్చయం చేసుకున్న తర్వాత "మేం పెళ్ళి చేసుకోబోతున్నాం" అని తండ్రితో చెప్పింది. ప్రాణసమంగా చూసుకుంటున్న కూతురు తన ప్రసక్తి లేకుండా పెళ్ళి నిర్ణయించుకోడం రావుగారి ఆత్మాభిమానాన్ని గాయపరచి వుంటుంది. బాగా డబ్బున్నవాడూ, ఉన్నతకుటుంబంలో పుట్టినవాడూ కమలకి భర్త కావాలని ఆయన కోరుకున్నా, "గిరిని పెళ్ళి చేసుకుంటే నా జీవితం ఆనందంగా వుంటుంది. నాకోసం ఈ పెళ్ళికి అనుమతి ఇయ్యి" అని కమల అడిగివుంటే తప్పకుండా ఆయన ఒప్పుకునేవారని నా అభిప్రాయం.

షవర్ లో నీళ్ళ వేడి ఎక్కువయి, ఒళ్ళు చురుమన్న తర్వాతగాని ఈ ఆలోచన లోనుంచి నేను బయటపడలేదు. త్వరగా స్నానం ముగించి, బట్టలు మార్చుకుని, రావుగారి దగ్గరకి వెళ్ళాను.

రావుగారు చెప్పింది విని విస్తుపోయాను. రావుగారికి కూతురిమీద కోపం ఆట్టేకాలం నిలవలేదు. కమల తనని నిర్లక్ష్యం చేసినందుకు కోపంవచ్చి అన్నిమాటలన్నారే కాని, కమల వాటినంతగా పాటిస్తుందని అనుకోలేదు. పెళ్ళయిన తర్వాత వచ్చి క్షమాపణ కోరుతుందని ఆయన అభిప్రాయం. కమల రాలేదు. ఆర్థికంగా గిరిస్తోమతు అంతంత మాత్రమే అని ఆయనకి తెలుసు. కొంత కాలానికైనా క్లిష్టపరిస్థితులు ఏర్పడి కూతురు తమ దగ్గిరికి వస్తుందని ఆశించారు. కాని పెళ్ళయి నెల తిరగకుండానే గిరి గవర్నమెంటులో మంచి ఉద్యోగం సంపాదించాడు. గవర్నమెంటు జీతంతో కమల అవసరాలు గడవవని కూడా ఆయనకి తెలుసు. ఇంకా కమల వస్తుందనే ఆశ ఆయనకి పోలేదు. తనంత తాను వస్తే కూతుర్ని క్షమించడానికి ఆయన కాచి పెట్టుకుని ఉన్నారు. అది పడలేదు. కమల తన అవసరాలను తగ్గించుకుంది. కూతురు తిరిగి రానందుకూ, అంతకంటే తననుకున్న ప్రకారం ఒక్కటీ జరగనందుకు ఆయనకి పట్టరాని కోపం వచ్చింది. ఇంక కమలను గురించి



ఆలోచించవని భీష్మించి కూచున్నారు. కాని ఆమెను మరచిపోవడం ఆయన తరంకాలేదు. తల్లిపోయినవాటినుంచి తనే తల్లీ తండ్రిగా ఆమెనిసాకుతూ వచ్చారు; ఆమెకోసం తిరిగి పెళ్ళిచేసుకోడం మానేశారు. కమల ఆయన జీవితంలో ఒక భాగమై పోయింది. ఆత్మాభిమానం దిగమింగి కూతురికి రమ్మని ఉత్తరాలు రాశారు. కమల జవాబియ్యలేదు; డబ్బు పంపించారు. తిరిగి వచ్చేసింది. చివరికి ఉండబట్టలేక కూతురి ఇంటికి వెళ్ళారు. కమల ఆయన్ని పలకరించనైనా లేదు. ఆయన్ని చూసిన మరుక్షణమే స్నేహితుల ఇంటికి వెళ్ళికూచుంది. చేసేదిలేక తిరిగి మద్రాసు వచ్చేశారాయన.

"ఇంక నేం చెయ్యగలిగిందేమీ లేదు. భారం మీ మీద వేస్తున్నాను. ఏం చెప్పి దాని మనస్సు మారుస్తారో."

రావుగారు దగ్గరగా జరిగి నా రెండు చేతులూ తమ చేతుల్లోకి తీసుకుని అన్నారు. ఆయన దీనస్వరం నన్ను కలిచివేసింది. శాయశక్తులా ప్రయత్నిస్తానని చెప్పి సెలవు తీసుకున్నాను.

* * *

స్టేషనుకి కమల ఒక్కతే వచ్చింది.

"గిరి ఎక్కడ?" అని అడిగాను.

"ఒక పక్కన టెన్నిస్ ఉండగా ఆయన గారికి తీరిక ఎక్కడుంటుంది?" నవ్వింది.

"అయితే గవర్నమెంటు ఉద్యోగం కూడా ఇతని టెన్నిస్ పిచ్చి వదలగొట్టలేక పోయిందన్నమాట?"

"ఉద్యోగానికి కాదుగదా, దేనికీ సాధ్యం కాదు."

ఇద్దరం నవ్వుకున్నాం.

కార్లో ఎక్కుతూ కమల చెప్పింది: "బట్టలు మార్చుకుని నిన్ను క్లబ్బుకి రమ్మన్నాడు."

ప్రయాణం అలసటమీద నాకు ఆడబుద్ధి కాలేదు.

"నాకు పొద్దున్న 'మేచ్' ఉందేమో తెలుసా?" అని అడిగాను.

"ఇప్పుడు కాదు గాని సాయంత్రం సింగిల్సూ డబుల్సూ కూడా ఆడాలి. ఇప్పుడు కొంచెం ఆడితే కోర్టుకీ బంతులకీ అలవాటవుతుంది కదా!"

"మొదటి రెండురోజులూ బహుశా కష్టమేమీ ఉండదు. అయినా, ఇంటికివెళ్ళి బట్టలు మార్చుకునివచ్చి ఈ ఎండలో గంతు వెయ్యడం నావల్లకాదు."

"నిజమే" ఒప్పుకుంది కమల.

"దార్లో ఒక నిముషం క్లబ్బు దగిర ఆగి గిరిని పలకరించి పోదాం" అన్నాను.

కాస్తా కూస్తా సేపటికి గిరి ఇంటికే వచ్చేస్తాడు. అయినా వెంటనే అతన్ని చూడకుండా వుండడానికి మనసు ఒప్పలేదు. ఒకసారి పూర్వంమాదిరి వీపులు చరుచుకుని ఆప్యాయంగా అరుచుకుంటే మనసు తీరిపోతుంది. కమలకి క్లబ్బుదగ్గిర ఆగడం ఇష్టం లేకపోయింది.

"నన్ను ఇంటిదగ్గిర దింపేసి నువ్వువెళ్ళు" అంది.

క్లబ్బుకి వెళితే ఒకపట్టాన ఊడిపడనేమోనని ఈవిడ భయమేమో అని నేను అన్నాను. "ఒక్క నిముషంఅంటే ఒక్క నిమిషమే. అలాతొంగిచూసి వచ్చేద్దాం. ఎంతకాదన్నా ఒకప్పుడు ప్రాణస్నేహితులం కదా!"

"నన్ను దింపేసి వెళ్ళి నీకు పుణ్యం వుంటుంది. నేవెళ్ళేసరికి ఇంటిదగ్గర పనులన్నీ కూచుంటాయి.'

ఆమెవైఖరి నన్ను పట్టుబట్టనియ్యలేదు.

గిరి వచ్చేలోగా కమలా నేనూ పిచ్చాపాటీ మాట్లాడుతూ కూచున్నాం. ఇదే మంచి సమయంఅని రావుగారి విషయం కదిపాను. కమలలో చెప్పలేనిమార్పు వచ్చింది. ఆమెనవ్వూ చిలిపితనం ఒక్కసారిగా మాయమైపోయాయి. మొహం జేవురించింది. గొంతు బిరపడింది. శరీరం కోపంతో ఒణుకుతున్నట్టనిపించింది.

రాత్రి రైల్లో నాకంటికి కునుకుపటలేదు. రావుగారి తరఫున కమలని ఎలా ఒప్పించాలో, ఎన్నివిధాలగా నచ్చచెప్పే అవకాశాలున్నాయో ఆలోచించడంలోనే తెల్ల

(53-వ పేజీ చూడండి)


పామాలివ్ భారత దేశపు అపూర్వమగు సౌందర్య పోషక తైలములతో తయారైనది

మీ సౌందర్య పోషణ కొరకు!

ఇప్పుడు తాజాయైన పూల సువాసనతో కూడినది!

పామాలివ్‌యొక్క సమృద్ధియగు మీగడవంటి నురుగు మీ దేహమందలి మలినమును శుభ్రముగా పోగొట్టును. ఎందుచేతననగా దానిలో నుండే సౌందర్య పోషక తైలములు మీ చర్మమును శుద్ధి క్రొత్త ఆకర్షణను చేకూర్చును. దానియొక్క తాజాయైన పూలసువాసన చాలా సేపు ఘుమఘుమలాడుచు మీ శరీరమందు నిలచును. పామాలివ్ సబ్బును వాడి మీ చర్మమును మృదువుగా, లేతగా మరియు యౌవ్వనవంతముగా ఉంచుకొనండి




పామాలివ్ సౌందర్యము నిచ్చు సబ్బు

సబ్బుకంటేగూడ... ఇది ఒక సౌందర్య పోషణ!

# ★ టెన్నిస్ టూర్నమెంటు ★

(34-వ పేజీ తరువాయి)

"ఇంకా టెన్నిస్ ఆడుతూ కూర్చోడానికి నేనేం చిన్నపిల్లని కాదు."

"అయితే మేమంతా చిన్న పిల్లలమంటావా?"

"నీ సంగతి వేరు, నువ్వింకా బ్రహ్మచారివి."

"దానికీ టెన్నిస్‌కీ సంబంధం ఏమిటి?"

"పెళ్ళయిన తరువాత కూడా దేశదిమ్మరిలా టెన్నిస్ టూర్నమెంట చుట్టూ తిరుగుతానంటావా యేం? పెళ్ళాం కావాలో, టెన్నిస్ కావాలో నిర్ణయం చేసుకుని మరీ పెళ్ళాడు" నవ్వింది.

"నవ్వులకేం గాని, కమలా, నువ్వు తప్పకుండా నాతో ఈ టూర్నమెంటులో ఆడాలి."

"అది మాత్రం అడక్కు. నేను రేకెట్ ముట్టుకుని మూడేళ్ళయినయింది."

"అయితే మళ్ళీ మొదలుపెట్టు."

"మా ఇద్దరికీ సరిపడా తను ఆడుతున్నాడుగా, చాలు."

మళ్లీ నవ్వింది కమల.

* * *

రాత్రి భోజనాల ముందు డ్రాయింగ్ రూమ్‌లో కూచుని గిరీ నేనూ పాత ముచ్చట్లు నెమరు వేసుకుంటున్నాం. కమల కొంచెం దూరంలో వరండాలో కూర్చుని ఏదో అలుకుంటూంది.

"నువ్వింకా ఇంత బాగా ఆడుతున్నావనుకోలేదు" అన్నాను గిరితో. గిరి మొహం సంతోషంతో వికసించింది.

"మునుపటికంటె బాగా ఆడుతున్నాను కదూ?" అన్నాడు.

నిజానికి నాకలా అనిపించలేదు. ఈ ఆరేళ్ళల్లోనూ అతని ఆట బాగా దెబ్బతిని ఉంటుందనుకున్నాను. కాని ఆ సాయంత్రం చూసిందాన్ని బట్టి అనుకున్నంత దిగజారిపోలేదనిపించింది. అంతే. అయినా, నిజం చెప్పి అతన్ని నొప్పించడమెందుకని "ఔను" అన్నాను దానితో అతని ఉత్సాహం ఎక్కువయింది.

"ఆ ఊటీ టూర్నమెంటులో మానెయ్యకుండా ఉంటె ఈపాటికి ఇండియన్ రేంకింగ్‌లో ఉందును. ఏమంటావ్?" అన్నాడు.

"లేనందుకు విచారించవలసిన పనిలేదు. అదృష్టవంతుడివి, మంచి భార్యనీ, ఉద్యోగాన్నీ కూర్చిపెట్టుకున్నావ్."

"అందరూ అదృష్టవంతుణ్ణనే వాళ్ళేకాని నా టెన్నిస్ ధ్వంసం అయిపోయినందుకు విచారంచేవాళ్ళెవరూ కనిపించరు."

"నామట్టుకి టెన్నిస్ కంటే ఉద్యోగమే ముఖ్యం అనిపిస్తుంది. రేంకింగ్ మూన్నాళ్ళ ముచ్చటా, ఉద్యోగం సంసారం బతుకున్నన్నాళ్ళూ అంటిపెట్టుకుని ఉండేవీను."

"నేనొప్పుకోను. టూర్నమెంటు టెన్నిస్ నాకిచ్చే ఆనందం ఇంకేమీ ఇవ్వలేదు. అంతకంటే జీవితంలో కోరగలిగిందేముంటుంది? నిజానికి గతిలేక నేనీ ఉద్యోగం చేస్తున్నాను."

"ఉద్యోగంలో పదిలంగా కూర్చుని ఉన్నావు కాబట్టి అలా మాట్లాడుతున్నావు."

"కాదు, నిజం చెప్తున్నాను నేనంత తొందరగా పెళ్ళిచేసుకుని ఉండకపోతే ఏ గొడవా ఉండేదికాదు. ఉద్యోగంలో వెంటనే ప్రవేశించవలసిన అగత్యం ఉండకపోను. ఇంకా టెన్నిస్ ఆడిఉందును."

కమలకి వినిపించే అంతదూరంలో ఈ చర్చ సాగించడం నాకు నచ్చలేదు. బయట చల్లగాలి సాకు చెప్పి అక్కడనుంచి లేచిపోయాను.

ఫైనల్సునాడు రాత్రి ఆటగాళ్ళకి మెంబర్లకీ క్లబ్బు డిన్నర్ ఏర్పాటు చేసింది. నేనెంతో పట్టుబడితే కాని కమల రావడానికి ఒప్పుకోలేదు. మేం వెళ్ళేసరికి క్లబ్బు కోలాహలంగా ఉంది. ఇద్దరుముగ్గురు జట్లుగా జనం విడిపోయి అరుచుకుంటూ, నవ్వుకుంటూ ఆనందిస్తున్నారు. సెక్రటరీ చేతిలో డ్రింక్ పట్టుకొని అందరినీ నిశ్శబ్దంగా ఉండమని హెచ్చరించాడు. "ఈ డ్రింక్ టూర్నమెంటులో గెలిచిన వ్యక్తుల ఆరోగ్యానికి," అని "టోస్ట్" చెప్పాడు. అంతా చప్పట్లు చరిచారు. కొందరు గెలిచిన వ్యక్తుల ఆట గురించి వివరంగా మాట్లాడారు. తరువాత ఒకవ్యక్తి లేచి గిరికి "టోస్ట్" చెప్పాడు. "ఇది ఇటువంటి టూర్నమెంటు ఎన్నో గెలవగల సామర్థ్యంగల వ్యక్తి ఆరోగ్యానికి" అని అరిచాడు. క్లబ్బంతా చప్పట్లతో మారుమోగిపోయింది. ఇంకోవ్యక్తి లేచి గిరి ఆటని ప్రశంసించాడు.

"ఈయన కూడా పేరుపొందిన ఆటగాళ్ళలాగా దేశంఅంతటా తిరిగి ఆడితే నేషనల్ ఛాంపియన్‌షిప్పు గెలవడానికి సందేహం లేదు."

హాల్లో గొంతుకలు "హియర్, హియర్" అన్నాయి. ఇంకోవ్యక్తి లేచాడు. ఇంతలోకే కమలవచ్చి తన్ని ఇంటికి తీసుకువెళ్ళమని అడిగింది.

"తలనొప్పిగా ఉంది" అంది.

"గిరితో చెప్పివస్తాను" అన్నాను.

"తను గొడవలో ఉన్నాడు, ఎందుకు కదపడం, తాళాలు కారుకే ఉంటాయి పద" అంది.

కారు కొంతదూరం వెళ్ళాక కమల అడిగింది.

"నిన్నొకటడుగుతాను, నిజం చెప్తావా?"

"తెలిస్తే తప్పకుండా చెప్తాను."

గిరి టెన్నిస్ గురించిన ఆ మాటలన్నీ నిజమేనా?

నాకేం చెప్పాలో తెలియలేదు.

"ఇక్కడి వాళ్ళందరికీ అతని ఆటంటే చాలా అభిమానం ఉన్నట్టుంది." అన్నాను.

"నీ ఉద్దేశం ఏమిటి? నువ్వు దీనిలో ప్రవేశం ఉన్నవాడివి."

"నువ్వేమీ అనుకోవుగదా?"




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్యనుగురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేనయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒక సారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

# కాల్గేట్‌కు నిదర్శనమున్నది!
# కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో

ఒకే ఒకసారి తోముకుంటే



**దంతక్షయానికి కారణమైన క్రిములను నూటికి 85 వంతులు అది తొలగిస్తుంది** — ఋజించివవెంటనే కాల్గేట్‌తో దంతములను తోముకోవడంవల్ల దంతక్షయాన్ని ఎక్కువగా చాల మందికి అరికట్టును. దంత శాస్త్ర చరిత్రలో మరి ఏవి ఇట్టి గుణము యిచ్చినట్లు ప్రచురింప బడలేదు.



**దుర్గంధాన్ని ఆపుతుంది తక్షణమే** — 10 మంది మీద జరిపిన శాస్త్ర పరిశోధనలవలన అందులో 7 గురికి నోటి దుర్గంధాన్ని కాల్గేట్ తక్షణమే పోగొట్టినట్లు రుజువైంది.



**ప్రజలందరికి హితవైనది** — దేశమందంతటా విరివిగా వాడ బడుచున్న ముఖ్యమైన టూత్ పేస్టులలో కాల్గేట్ మార్కుగలవే ఎక్కువ హితవుగానుండి ప్రజాదరణ పొందుచున్నట్లు తెలుస్తున్నది.

కాల్గేట్ ఒక్కటే ఈ మూడింటిని చేస్తుంది! దంతములను పరిశుభ్రము చేస్తూనే దుర్గందాన్ని నివారించి, దంత క్షయాన్ని నిరోధిస్తుంది!

ఇండియాలో విశేషంగా అమ్మకమౌతున్న టూత్ పేస్టు।




ఏకానమీ సైజు కొనండి—
ఆదా చేసుకోండి

సత్ఫలితాలకు కాల్గేట్ టూత్ బ్రష్‌నే ఎల్లప్పుడూ వాడండి


## టెన్నిస్ టూర్నమెంటు

"అనుకోను."

"అయితే విను. గిరిని గెలవగలవాళ్ళు ఇండియాలో ఊరి ఊరికీ ఉంటారు."

"ఇక్కడ ఎవరూ లేరు."

"ముక్కకి ముక్కా అర్థం తియ్యకు కమలా. నేననేది ప్రస్తుతం అతని ఆట టూర్నమెంట్లు గెలవడానికి చాలదు."

"ఉద్యోగంవల్ల తనకి ఆడడానికి ఎక్కువ టైముండదు."

"ఔను."

"టైముండి ఆడగలిగితే రేంకింగ్ లోకి రాగలడంటావా?"

"మధ్యలో మానెయ్యకుండా ఉంటే ఎంతవరకూ వచ్చేవాడో చెప్పలేను కాని ఇప్పుడెంత తంటాలుపడ్డా ప్రయోజనం లేదు."

"ఏం చేత"?

"గిరికి ఇప్పుడు ఇరవై ఎనిమిదేళ్లు, ఔనా?".

"ఔను."

"అంటే టెన్నిస్ ఛాంపియను రిటైరయ్యే వయసు."

"ఊహు"

"రెండవది. పెళ్ళికి ఇప్పటికీ ఇరవై పౌన బరువైనా ఎక్కువయ్యాడంటావా?"

"ఏమో."

"పోనీ, యూనివర్సిటీలో ఆడే కాలంలో కూడా అతను ఏమంత పెద్ద ఆటకాడు కాదు. కృషి మంచి ఫలితాలు ఇచ్చి ఉండేదేమో కాని అతను చెయ్యలేదు. ఆ కాస్త ఆటా కూడా ఇప్పుడు మర్చిపోయాడు. ఇక్కడ క్లబ్బులో నలుగురిని గెలిచి ఇండియా అంతా గెలవగలననుకొంటున్నాడు."

"ఈ ఉద్యోగం చేసేదలేకపోతే ఇప్పటికైనా డేవిస్ కప్పుకి ఆడగలనని తన ధైర్యం".

"ఇంకా గిరికి టెన్నిస్ మీద మమకారం తగ్గలేదు. పాతకలలు మర్చిపోలేకుండా ఉన్నాడు."

"అంతే అంటావా?"

"అంతే ఇవన్నీ తీరని కోరికలు, కమలా"

ఇంటికి వెళ్ళేవరకూ మేమింకేమీ మాట్లాడుకోలేదు.

* * *

తరువాత నాలుగు నెలలకి మద్రాసు వెళ్ళవలసి వచ్చింది. మౌంట్ రోడ్ లో గిరి తటస్థపడాడు.

"నువ్వెప్పుడొచ్చావ్" అన్నాను.

"ఇప్పుడిక్కడే ఉంటున్నాను. మా రేంకెడ్ ప్లేయర్స్ పని పడతానులే." నవ్వాడు గిరి. నాకేమీ అర్థం కాలేదు.

"ఉద్యోగం వదిలేశాను" అన్నాడు మళ్లీ.

"అంతమంచి ఉద్యోగమా?"

నా ఆశ్చర్యాన్ని వెలిబుచ్చకుండా ఉండలేకపోయాను.

"అసలుకథ చెప్తాను పద"

ఇద్దరం పక్కనున్న టీసెంటరుకి నడిచాం. కుర్రాణ్ణి రెండు కోల్డ్ టీ తెమ్మని చెప్పి గిరి మొదలు పెట్టాడు.

"ఇదంతా కమలపని. కరూర్ టూర్నమెంటు తన్ని బాగా కదిపినట్టుంది. ఆడిన్నర్ రాత్రి నా ఆటగురించి స్నేహితులు మాట్లాడారు. జ్ఞాపకం ఉందా?"

"ఉంది" అన్నాను.

"అప్పటినుంచీ నాఆట వృధా పోనివ్వకూడదని ఒక పట్టు. మద్రాసులో వ్యాపారం పెట్టి, టెన్నిస్ ఆడమని తన ఉద్దేశం"

"డబ్బు?"

"తండ్రి ఉన్నాడుగా!"

"తండ్రి డబ్బుతో వ్యాపారం పెట్టమందా కమల?" నా చెవులు నేనే నమ్మలేకపోయాను.

"ఆశ్చర్యంగా లేదూ. ఆయన సొమ్ము దమ్మిడీఅయినా ముట్టనన్నది. ఇప్పుడు తనే వెళ్ళి డబ్బు అడిగింది."

"అకస్మాత్తుగా ఎందుకు మనసు మార్చుకుంది?"

"నా టెన్నిస్ కోసం. నేనే వింబిలన్ ఛాంపియన్ అవుతాననుకొంటుంది." సంతృప్తిగా నవ్వాడుగిరి.

కమల అలా అనుకోడం లేదనీ తనకి పోటీగా గిరిని ఆకర్షిస్తూవచ్చిన టెన్నిస్‌లో అతని అసమర్థత నిరూపించడంకోసం కరడుగట్టిన ద్వేషాన్ని సహితం మర్చిపోయి తండ్రిపంచ జేరిందనీ నేను గ్రహించాను. కాని నా స్నేహితుడికి చెప్పడానికి నోరు రాలేదు. ★

# కన్నీరు

(10-వ పేజీ తరువాయి)

యించగలడు. కాని, అక్కడ జరిగే తంతును తను భరించలేడే! ఎవరిలో చూసినా, సంస్కారహీనతే కనిపిస్తుంది! ఇంతకుముందు తన్ను సినిమాలకు వ్రాయమని అడిగిన వాళ్ళను కలుసుకొని పనిచేస్తానని చెప్పాడు బాబు; కాని, వాళ్ళు జ్యోతి విషయంలో అవినీతి చూపబోయేసరికి లేచి వచ్చెయ్యడం జరిగింది. అప్పటినుంచీ ఎందరికి విరోధి అయినాడో, ఎన్ని విషమ పరిస్థితులలో చిక్కుపడి పోయాడో అతనికి తెలియాలి. ఒకసారి సినిమాలకు వ్రాసి వ్రాసి కొత్త పెద్ద పేరు గడించుకున్న ఒక కవిరాయుడు బాబుకు తటస్థమయ్యాడు. బాబు కవితా కౌశల్యానికి అతని కన్ను కుట్టింది. తనతో కలిసి ప్రస్తుతం పనిచెయ్యమని కోరాడు. బాబు సమ్మతించాడు. మరుసటి రోజే ఆ కవికీ బాబుకూ చెడిపోయింది!

"ఏమండీ? మీరు అక్కడే వున్నారుగదా? ఆ యింటి కెందరో వొచ్చి పోతూంటారు. ఆ అమ్మాయితో నన్ను గురించి కాస్త..." అని అసహ్యంగా నవ్వుతూన్న అతన్ని మొహం వాచేట్టు పెట్టి బైటికి నడిచాడుబాబు. ఎన్ని రకాల మనుషులనో చూశాడు. అందరూ బైట తెల్లగా లోపల నల్లగా కనిపించారు అతనికి!

మీరాబాయిని మించిన భక్తురాలికి, సీతమ్మతో సాటి అనిపించే శీలవతికి, ప్రపంచమిచ్చే గౌరవం ఇదా? ఏ అస్త్రాలతో కాలభైరవుడై పాపాత్ములందర్నీ భస్మం చెయ్యాలని ఆలోచిస్తాడు, పిచ్చిబాబు! ఇక డబ్బు సంపాదించలేడు. ఇంట్లో వాళ్లను సంతృప్తి పరచలేడు. తన జ్యోతిని జాగ్రత్తగా కాపాడుకోలేడు... ఈ దిగులుతో బాబు దినదినానికీ క్షీణుడు కావడం గ్రహించింది జ్యోతి. తన జీవితంతో ఇంతగా బంధం పెట్టుకోకుండా, ఇంటికి వెళ్ళి సుఖంగా వుండమంది ఒక రోజు బాబును. 'నిన్ను విడిచి ఎలా బ్రతకమంటావు? నువ్వు లేకుంటే నాచుట్టూ చీకటి కమ్ముకుంటుంది. ఏమైనా అనుగాని నన్ను విడిచివెళ్ళు అనొద్దమ్మా' అన్నాడు బాబు జ్యోతి పాదాలను కన్నీళ్ళతో కడుగుతూ. ఆమె మాత్రం ఏం చేస్తుంది?

"ఈపవిత్రతకూ— ఈ ప్రపంచానికీ పడదు. మీరిద్దరిలోకానికి తగరు. తండ్రి కొడుకునూ, తల్లి కూతుర్నీ, అర్థం చేసుకోలేని ఈ లోకంలో ఇరవై యేళ్ళ యౌవనంలో వున్న మీ ఇద్దరిలో మాతాపుత్రభావం నిలిచిందంటే నమ్మతారా నవ్వుతారు? గాని" అని ఒక స్నేహితురాలు చెప్పిన మాట బాబు జీవితంలో శాశ్వతంగా నిజమైపోయింది. ఆమరుసటిరోజు—అజ్ఞానంతో కాలుష్యాన్ని కక్కుతూన్న గొంతుకలు రహస్యంగా మాట్లాడుకోవడం మళ్ళీ బాబు చెవులపడింది. అలా వినడం అనుచితమైనా తన పేరు రావడంతో విని తీరాలనుకున్నాడు.

"ఇదేందో ప్రేమంటమ్మా! లోకంలో ఎక్కడా లేని ప్రేమ! ఆ కాళ్ళే పట్టుకుంటాడో, ఇంకా ఎక్కడెక్కడ పట్టుకుంటాడో— అతి స్నేమైనా అంటే ఆయమ్మ వారు అగ్గయిపోతుంది" అని ఒక గొంతు గొణిగితే,

"అంతగా ఇది వుంటే, యెందుకూ పనికిరాని వానితో యెందుకూ! కావాలనుకుంటే చీకటిపడేసరికి కో అంటే కోటి మంది గుమ్మంముందు వాలరూ? మీకే దరిద్రమూ వుండదు' అని ఇంకో గొంతు విపులంగా వ్యాఖ్యానించింది.

కళ్ళారా చూస్తూ, ఒక పవిత్రమూర్తిపై నిష్కారణ నిందల్ని రుద్దుతూన్న వాళ్ళను చిత్రవధ చేద్దామన్నంత కోపం వొచ్చింది బాబుకు. ఇంతేనా? లోకంలో నీతికి చోటే లేదా? ఈ పాపిష్టి ఊహాలు ప్రసరించేందుకు తావులే లేవా?... కారిపోని కన్నీళ్ళను జాలిగా వోదారుస్తూ, తన తల్లి పాదాలపై శాశ్వతంగా శాంతి కొంగిలిపరిచి, పవళించమని పూజాగదిలోకి వెళ్లాడు. దేవి విగ్రహం ముందు సాష్టాంగంగా మోకరిల్లిన తనతల్లిని, తన జీవనజ్యోతిని జ్యోతిని చూడగానే అతని బాధంతా బైటకుబికింది. నిల్చున్నవాడు నిల్చున్నట్లే, ఆమె కాళ్లమీద వ్రాలిపోయాడు. కాలివేళ్ల సందులో చిన్న కాగితం ముక్క! తీసి చదివాడు......

"బాబూ! యీ లోకానికి మనం తగం నాయనా! నువ్వేం విన్నావో నేనూ అదే విన్నా. అందుకే అందర్నీ విడిచి, నిన్ను యేడిపించి, వెళ్లుతున్నాను. ఇష్టముంటే నువ్వూ రా' ...

ఆ జాబు చదివి బాబు ఏడవలేదు. అతని మనస్సుతృప్తిగా శ్వాసవిడిచింది. ఆమె పాదాలను మళ్లీ మళ్లీ కళ్ళకద్దుకున్నాడు. ఇంతలో ఇంటిల్లిపాదీ వొచ్చి దేవతల గడినంతటనీ రాగాలాపనలతో నింపేస్తున్నారు. విషపు మరకలంటుకున్న వెండి కుంకుమభరిణ తన్ను ప్రబోధిస్తూ జ్యోతి చేతిలో ఇంకా మెరుస్తూనే వుంది! విషాదం వెనక్కి పారిపోతూంటే, ధైర్యం ముందు నడుస్తూ దారిచూపిస్తూంటే, జ్యోతిలేని ఆ చీకటిగృహాన్ని విడిచిపెట్టి బైటికొచ్చాడు.

* * *

బైటంతా అతనికి జ్యోతిస్వరూపమే కనిపిస్తూంది. నేను మీకీ కథ చెప్తూ అతన్ని మర్చిపోయ్యానే. అయ్యో! ఏడీ? ఎక్కడా! అదుగో... సముద్రతీరంలో నిర్వికారంగా నడుస్తున్నాడు. 'బాబూ!'... అవును. నాపిలుపు వినబడదు అతనికి. ఆకాశంనుండి అతని తల్లి 'బాబీ!' అని పిలుస్తోంది. ఆ పిలుపు తప్ప యింకేమీ వినపడవు, అతని చెవులకు. ఆచదువు, ఆ జ్ఞానం, ఆ ప్రేమ, అన్నీ అతని 'అమ్మ'కోసమే వెతుకుతున్నాయి. ★

హైదరాబాద్ పోలిటెక్నిక్ రాఫిల్
ఆంధ్రా గ॥ అనుమతించబడినది.
పోస్టేజీతో సహా టిక్కెటు రూ 1-15 న॥పై॥
చేసే మాకు M. O. పంపండి.
ఆంధ్రప్రదేశ్‌లో ఏజంటు:
భాగవరపు సోమేశ్వరరావు,
కాకినాడ (తూ॥ గో॥)